# దెయ్యం వేదం వల్లించనీ!

మధ్యాన్నం మూడు గంటలు తరువాత రెండు గంటలు నిద్రపోయి, స్నానం చేసి, కొత్త బట్టలు తొడుక్కొని, దువ్వుకున్న జుత్తులోని తడి ఆరడానికి ముందే 'అది' ఆయనకి కావాలి. ఒక పరిచారికలాగ అతన్ని పోషించే నౌకరు అప్పుకుట్టన్‌కి ` అది ` సారాయి మాత్రం కాదు అని తెలుసు; ఐతే తక్కినవాళ్ళకి తెలిసినదంతా మధుసూదనరావు ఒక తాగుబోతు అనే!

బంగళా మేడ మీద ఆరుబయటన ఉన్న ఆ గుండ్రపు మేజా చుట్టూ మూడు కుర్చీలు కనబడతాయి. ఐతే రావుగారు కూర్చున్నది తప్పిస్తే తక్కిన రెండూ ఎప్పుడూ ఖాళీగానే ఉంటాయి. కాని ఆ కుర్చీలు అక్కడ కావాలి అని అప్పుకుట్టన్ కి తెలుసు.

ఆ మేజా మీద ఒక కొత్త సారాయి బుడ్డీ, దాని పక్కనే ఒక నాజూకైన గ్లాసు, రావుగారికోసం ప్రత్యేకంగా తయారుచేసిన చుట్టలు ఉన్న ఒక పెట్టె - పీటికి ఎదుట రావుగారు తనే ఎన్నుకున్న పశ్చిమ సంగీత రికార్డులు - పేర్చబడి ఉన్నాయి.

యూడికులాన్ వాసన గమగమలాడుతుంటే కొంచం గట్టిగానే కాండ్రించుకుంటూ మధుసూదనరావు మేడ మీద ఆ ఆరుబయట కాలు పెట్టగానే అతన్ని ఆహ్వానిస్తున్నట్లు అక్కడ ఉన్న ఆ ఒంటరి గుమ్మటంలోని దీపం ప్రకాశించింది. ఆ స్వాగతాన్ని అంగీకరిస్తున్నట్లు ఒక నిమిషం ఆగి ' సరే ' అని తృప్తితో ఆ



మూడు కుర్చీలలో బంగళా గేటుకి ఎదురుగా వేయయబడిన దానిలో అతను కూర్చున్నారు. ఎప్పుడూ ఆ దిశలో కూర్చోడమే అతనికి అలవాటు. అక్కడనుంచి చూస్తే గేటు దగ్గర ఆయుధంతో కాపలా కాచే సేవకుడూ, రావుగారిని చూడడానికి వచ్చే మనుషులూ - వీళ్ళతోపాటు - వెన్నెల రాత్రులలో చంద్రోదయం కూడా కనిపిస్తుంది.

అతను కూర్చున్న వెంటనే స్విట్చ్ బోర్డు దగ్గర నిలబడి ఉన్న అప్పుకుట్టన్ చర చర మని తక్కిన మీటలు నొక్కి ఆ బంగళా తోటలో ఉన్న అన్ని దీపాలను వెలిగించి అ ప్రదేశాన్ని ఒక స్వప్నలోకంగా మార్చుతాడు.

ఇవాళ వెన్నెల రాత్రి కాదు; అందువలనే అతనికి ఏది ఇష్టమని అప్పుకుట్టన్ కి తెలుసు.

ఇక అతనికి ఏం సేవ కావాలో అని వచ్చి పక్కనే నిలబడ్డాడు.

మేజా మీద ఉన్న ఆ రికార్డులను దేనికదిగా చేతిలో తీసుకొని. వెలుతురులో పరీక్షించి, తన మనసుకి తగినట్టుగా ఏది ఇప్పుడు విందాం, ఏది తరువాత విందాం అని నిశ్చయించి అతను వాటిని వరుసపరిచారు. ఆ పని ఐనతరువాత వాడిని చూసి ఒక చిరునవ్వు నవ్వారు.

మధుసూదనరావుకి నవ్వడంకూడా తెలుసు అని చెప్పడానికి ఈ దృశ్యం మాత్రమే సాక్షి.

ఆ చిరునవ్వుకి కృతజ్ఞత చెప్తున్నట్లు ' Yes, Sir! ' అని అతనికి సలాం కొట్టి ఆ రికార్డులను మోసుకొని హాలులో రేడియోగ్రాం దగ్గరకి అప్పుకుట్టన్ వెళ్తున్నాడు.

మళ్ళీ గట్టిగా కాండ్రించుకొని మధుసూదనరావు నెరసిన తన పెద్ద మీసాన్ని సర్దుకున్న తరువాత ఆ చుట్టల పెట్టిని తెరిచి ఒక చుట్ట బయటకి తీసి దాని లేబిల్ని పీకిపారేసి ముక్కు దగ్గర వాసన చూసి, తృప్తితో దాని కొనని పళ్ళతో నమిలి ఆ ముక్కని పక్కనే తలవంచి తుప్పారు. ఇంతలో అప్పుకుట్టన్ వచ్చి సీరాయి బుడ్డిని తెరిచి గ్లాసులో సింపాడు.

అప్పుడే ఆరంభమయింది సంగీతం.

అతను మళ్ళీ చిరునవ్వుతో సారాయి తాగుతున్నారు.

రావుగారికి సారాయి తాగడానికి పెర్మిట్ ఉంది, అతను గుఱ్ఱాల పందయాలకి వెళ్తున్నారు అనే కారణాలవల్ల అతనేమో అనుమతించిన పనులే చేస్తారని అర్ధం చేసుకోకూడదు. అతనికి ఉద్యోగం నుంచి రిటైరు ఆవడానికి తగిన వయసు వచ్చినాకూడా అతని నడత, ప్రవర్తనలు చూస్తే అవన్నీ ఒక యవ్వన సరసుడు, వ్యభిచారికే ఉంటాయి అని ఊరులో అందరూ చెప్పుకుంటున్నారు.

కాని రావుగారికి దానిగురించి ఎటువంటి పిచారమూ లేదు. అతన్ని ఎవరేం చెయ్యగలరు? అతను ఒక అధికారి - నూరు మైళ్ళ పిస్తీర్ణం ఉన్న ఆ జిల్లా నిర్వహణకి అధికారమూ, బాధ్యతా అతనికి



ఉన్నాయి. ఆ పదవికి ఎంత కరారు, పర్యవేక్షణ కావాలో అవన్నీ అతని దగ్గర ఉన్నాయి.

అతని ఆత్మీయ జీవితం ఎలా ఉంటే ఏమిటి? కాని అతన్ని ఒక చండశాసనుడు అనడం కంటే గడసరి అని అందరూ నమ్మారు. అతని మీద ఎవరికి మంచి అభిప్రాయం లేకపోవడానికి కారణం ఉంది; అతను ఎవరి ఆదరణా ఎదురుచూడలేదు; అందరూ తన్ను చూసి భయపడాలనే అతను ఎదురుచూసారు, వాళ్ళూ అలాగే ప్రవర్తించారు. అతనికి కావలసింది అంతే! అతని కార్యాలయం అతని దగ్గర మరేం ఎదురుచూడలేదు. అతను ఎలాగ ఉంటే ఏం? అతని పేరంటే ఒక హెచ్చరిక, అతని దర్శనమంటే ఒకటే భయం!

ఈ సంఘటన తప్పిస్తే మరెప్పుడూ అతని మొహంలో చిరునవ్వుని ఎవరూ చూసి ఉండరు.

ఇప్పుడు ఆ హాలునుంచి సముద్ర కెరటాలులాగ వస్తున్న ఆ సంగీతం పిని - హృదయ కమలంలో ఎక్కడో ఒక మూల బాగా గడ్డకట్టుకొన్న ప్రాంతాన్ని ఒక గోరుతో చురుక్కుమని గోకుతున్నట్లు - అతని దేహం అల్లాడుతోంది. కళ్ళు మిరుస్తున్నాయి.

అతనూ ఒక మనిషే అని తెలియడానికి ఇది ఒక నిదర్శనం.

ఆ సంగీతం పిన్న ఘట్టానికి ఇక అనంతర ఘట్టానికి మధ్య కలిగే ఆ నిశబ్దంలో - తన ఆనందాన్ని భరించలేక ఆ

అనుభూతితో పక పక మని నవ్వుతున్నారే - ఇప్పుడు అతను ఒక పసిపాప!

ఇలాటి సమయాన్నే ఒక ముహూర్త సమయం అని పొగడుతూ ఈ రహస్యం తెలుసుకున్న కొందరు మహనీయులు మధుసూదనరావుగారిని చూడడానికి వస్తారు. అతను కూడా ఎవరు వచ్చినా సరే రానీ అని అనుమతి ఇస్తారు. వచ్చేవారిలో అధిక పక్షం వారు లారీ, బస్సుల యజమానులు, వర్తకులు, వానిజ్య వేత్తలు - ఇలాంటి రకమే ఉంటారు.

అతనివలన వారికీ, వారివలన అతనికీ సహకారమూ, లాభమూ కలుగుతాయి.

ప్రతీ నెలా అతనికి మాఫీ చెయ్యడానికి డబ్బు, వస్తువులు, పారితోషికాలు ఇచ్చి తమ ప్రార్ధనలు చేసుకొనేవారూ ఉన్నారు . .

అవును, దానికి పేరు లంచం!

లేకపోతే మరెలాగ రావుగారు ఇటువంటి జీవితం గడపగలరు?

అతనికి నెలకి వచ్చే జీతం ఒక వెయ్యి రూపాయలే కదా?. . మరెలాగ అతని ఇద్దరు పిల్లలు కాలేజిలో చదువుతున్నారు? అతని భార్య పోయినతరువాత ఇరవై సంవత్సరాలవరకూ వాళ్ళు హాస్టల్లోనేగా ఉంటున్నారు? పెర్మిట్ ఉన్నాకూడా ఇతను



అనుమతికి మించే తాగుతున్నారు . . ఇతను సారాయికి చేసే ఖర్చులే కొన్ని వెయ్యిలకి పైగా ఉంటాయి . .

లంచం లేకపోతే ఇదెలా సాధ్యం? మధుసూదనరావు ఒక లంచగొండి; తాగుబోతు; అతనికి చాలా దురలవాటులు ఉన్నాయి; అతను ఒక జూదరి కూడా.

ఐతే అతని కార్యాలంలో అతని కింద పని చేసేవాళ్ళెవరూ లంచం పుచ్చుకోడమో, లేక అతని నిర్వహణకి చెడ్డ పేరు వచ్చినట్లు ఏమైనా జరిగితే అతను దాన్ని అనుమతించరు.

అతను అప్పుడప్పుడు తనలో చెప్పుకుంటారు: ‘నేను లంచగొండితనంకి విరోధి! ` అని

అలాగ అంటున్నప్పుడెల్లా అతని అంతరాత్మలో ఒక ప్రతిధ్వని వినిపిస్తుంది:" సైతాను వేదం ఉదాహరిస్తున్నాడు! "

ఏది ఏమైనా ఒకటి మాత్రం ఖాయం: రావుగారికి ఎంత చెడ్డ పేరు ఉన్నా అతని కార్యాలయంలో ఒక ఉద్యోగస్తుడు కూడా ఎటువంటి అపనిందకీ పాలవకుండా మధుసూదన్ రావుగారి ఖాటిన్యం వాళ్ళని కాపాడింది అంటే అందులో సందేహమే లేదు.

" సార్, " అని అంటూ అప్పుకుట్టన్ అతని ఎదుట వచ్చి నిలబడ్డాడు.

మధుసూదనరావు కళ్ళు మూసుకొని చేతిలో ఉన్నదేమో తాగడం మరిచిపోయినట్లు కనిపించారు. దూరంలోనుంచి

వినిపించే ఆ సంగీతంలో - ఆ వయలిన్‌లు సుస్వరంగా మళ్ళీ మళ్ళీ చెవులకింపుగా వాయించుతుంటే - తన్ను మరిచిపోయి అతని కళ్ళు కొంచం సేపు ముందు ఆ గేటులో కాంతితో ప్రవేశించిన ఒక కారుని చూసాయి. అప్పుడే అప్పుకుట్టన్ ఎదుట కనిపించాడు. అన్నీ తెలిసినా ఆ నాదయోగ ఉపాసనంలో మునిగిపోయిన అతనికి దాన్ని కలచడానికి మనసు రాలేదు.

అతని ధోరణిని పాడు చెయ్యకూడదని అప్పుకుట్టన్ మౌనంగా నిలబడ్డాడు.

తన ఎర్ర కళ్ళను - కొంచం తెరిచి - అతను వాడిని చూసారు. చేతితో సైగ చేసి ' అతన్ని రమ్మను ' అని తెలియపరచి మళ్ళీ కళ్ళు ముసుకోడానికి ముందు సారాయి తాగుతూ ఆ సంగీతంలో మునిగి పోయారు.

ఇప్పుడు అప్పుకుట్టన్ నిలబడిన జాగాలో చేతివేళ్ళలో నవరత్నాలు మెరిసే ఉంగరాలూ, మస్లిన్ పంచ, సిల్కు జిబ్బా ధరించి ఒక పెద్ద మనిషి కనిపించారు.

మధురమైన ఆ సంగీతం వింటూంటే మూసిన మధుసూదనరావు గారి కళ్ళు చెమ్మగిల్లాయి.

కళ్ళు తెరవగానే ఆ పెద్ద మనిషిని చూసి కన్నులు చిటులిస్తూ రావుగారు అన్నారు: " ఈ సంగీతం ఉందే, ఇది ఒక జడమైన వస్తువులో ప్రాణం పోస్తుంది; ఆ ప్రాణంలో ఆత్మని కలుపుతుంది. ఆ



ఆత్మలో . . ఓ . . మీరు పక్కా business man కదా . . మీకెందుకు ఆత్మ విచారం?" అని చెప్పినవ్వారు. వచ్చిన మనిషి ఇదేం బోధపడక ' హీ . . హీ . . హీ " అని ఉత్తికే నవ్వుతూ చేతులు పిసుకుతూ నిలబడ్డారు.

మధుసూదనరావు ఎప్పుడూ ఎవరినీ కూర్చోమని చెప్పరు, ఎవరూ కూర్చోరు కూడా. ఇతను మామూలుగా వచ్చే మనిషే. ఇతనికి తెలుసు ఇటువంటి సమయాన్ని ఎలాగ ఉపయోగపరచుకోవాలని.

"ఒక వారంగా మీరు ఊరులో లేదు . . " అని అతను ఉత్తికే ఆరంభించారు.

" అవును . ." అని బదులు చెప్పి నిదానంగా ఏదో ఆలోచించి, " అవును . నేను బెంగళూరికి రేసుకి వెళ్ళాను . . " అని అన్నప్పుడు రావుగారి చెవులలో ఆ పందయాల గుఱ్ఱాల గిట్టల సబ్దం వినిపించినట్లు . . అతని కళ్ళలో - మొదటి గుఱ్ఱంగా వచ్చి చివరకి winning point దగ్గర నాలుగవ గుఱ్ఱంగా ఐపోయిన Golden Herald ని చూసి ప్రేమతో, సానుభూతి తెలుపుతున్నట్లు . . .

" హో హో . . It is allright! మరి రేస్ అంటే అలాగే కదా . ." అని తన చేతిని ఎత్తి మొహం ముందు చూపి తన ఆలోచనలను

కలుపుకున్నారు. " ఏం, నేను లేనప్పుడు నన్ను వెతుక్కుంటూ వచ్చేరా మీరు?"

"అవును సార్.. ఆ లైసెన్సు గురించి.. మీరు సంతకం పెట్టి వెళ్ళారు, మీ హెడ్ క్లార్కు కూడా పాస్ చేసేసారు.. కాని చివరకి ఒక సర్వ సాధారణమైన క్లార్కు నా కొంప ముంచేసాడు .... అతను పని చేసేది మీ డిపార్టుమెంటులో, మీ ఆఫీసులోనే! ఆ జోసఫు 'నూరు రూపాయలు ఇచ్చి తీరాలి, లేకపోతే ఒక వారం వరకు కాచుకోవలసిందే ' అని చెప్పాడట.. మా accountant నా పేరూ, మీ పేరూ చెప్పినా కూడా అతను లెక్క చెయ్యలేదు.. చూడండి.. మన బిజినెస్ లో ఒక వారం అంటే ఎన్ని వేల రూపాయలు నష్టం! సరే మీరు వచ్చినతరువాత చూసుకుందాం అని వాడికి వంద రూపాయలు పారేసాను ...మీ హెడ్ క్లార్కు దగ్గర ఫిర్యాదు చేసాను.. ఆ క్లార్కు మీద కూడా ఒక రిపోర్టు రాసి ఇచ్చాను...". .

మధుసూదనరావు చూపుడువేలుతో గడ్డం రుద్దుతూ అంతా విని ఒక నిట్టూర్పు వదిలారు: "ఇలాగ జరిగి ఉండకూడదు.." అని తనలో గొణుక్కున్నారు.

"వంద రూపాయలు ఏం పెద్ద సంగతి కాదు. మీరు ఇటువంటివి అనుమతించరు. మీకు ఈ సంగతి తరువాత ఎలాగైనా తెలుస్తే నా



గురించి నొచ్చుకుంటారు అని నేను ఈ రిపోర్టు రాసి ఇచ్చాను.. లేకపోతే వంద రూపాయలకేం లెక్క? "

'ఈ సంగతి నా దగ్గరకి వచ్చి రెండు రోజులయ్యాయి..రేపు ఆఫీసులో దీని గురించి action తీయాలి, ' అని మధుసూదనరావు తనలో చెప్పుకున్నారు. వచ్చిన మనిషికి అది బోధపడింది.

" ఐతే ఇక నేను శెలవు తీసుకుంటాను, " అని చెప్పి తన చేతిలో ఉన్న ఒక కవరుని ఆ మేజామీద పెట్టి, తల వంచి, నమస్కరించి, ఆ బిజినెస్ మేన్ బయటకి వెళ్ళారు. రావుగారు మళ్ళీ తన గానంలో మునిగారు.

అతను వెళ్ళిన అర్ధ గంట తరువాత మధుసూదనరావు ఆ కవరుని తెరిచి చూసారు. అందులో ఐదు నూరు రూపాయల నోట్లు ఉన్నాయి. అది అతని మామూలు. అది చూసి మధుసూదన రావు నోరు విప్పి నవ్వారు: "సైతాను వేదం ఉదాహరిస్తునాడు!"

అప్పుడు అప్పుకుట్టన్ ఎదుట వచ్చి నిలబడ్డాడు.

రావు వాడిని తన ఎర్ర కళ్ళతో చూసారు.

"ఎవరో జోసఫ్ అని పేరట. ఆఫీసు క్లార్కట. మిమ్మల్ని చూడడానికి వచ్చారు.. "

రావు కళ్ళు మూసుకొని ఆలోచించారు. అతని మొహం చింతనలో నల్లబడింది. నుదుట మీద ముడతలు కనిపించాయి:

"అఫీసులో వచ్చి చూడమను," అని అన్నారు.

అప్పుడు హాలులోనుంచి వచ్చే సంగీతంలో ఒక వయలిను మాత్రం అపస్వరంగా ఏడుస్తున్నట్లు వినిపించింది.

అప్పుకుట్టన్ వచ్చిన మనిషిని తిరిగి పంపించడానికి మేడమెట్లు దిగుతూంటే వాడిని బలంగా ఒక ద్వని ఆపింది:

"అప్పూ . . "

" సార్?" అని వాడు పరుగెత్తుకొని వచ్చి నిలబడ్డాడు.

అతను చుట్ట తాగడంకి సిద్దంగా ఉన్నారు. అగ్గిపుల్ల పూర్తిగా కాలేవరకు తన చుట్టను దానితో వెలిగుంచుకొని పొగ అల్లుకొన్న తరువాత కన్నురెప్పలు ఎత్తి అప్పుని చూసి 'అతన్ని రమ్మను ' అని పలికారు.

అప్పు వెళ్ళినతరువాత అతను ఆ క్లార్కు గురించి ఆలోచించారు. " వీడెందుకు వచ్చాడు? తనగురించి అందరూ అన్యాయంగా మొర పెడుతున్నారు అని చెప్పి ఏడవడానికా? లేకపోతే ఏమో తెలియక ఇలాంటి తప్పు చేసాను అని నా కాలు పట్టడానికా? హూం . . ఈ వెధవలకి నా గురించి తెలుసుగా . . ఏడ్చినా, కాళ్ళో పడినా ఏం లాభం లేదు . ." అని చింతిస్తుంటే జోసఫ్ వచ్చి అతన్ని నమస్కరించాడు.



"నువ్వు ఈ ఉద్యోగానికి వచ్చి ఎన్ని సంవత్సరాలు అయ్యాయి?" అని వాడి మొహం చూడకుండానే చేతిలో ఉన్న చుట్టను మళ్ళీ మళ్ళీ చూస్తూ అతను అడిగారు.

"ఎనిమిది సంవత్సరాలు సార్ . . "

" నీ మీద లంచం పుచ్చుకున్నావని ఆరోపణ వచ్చిందే?"

:"అవును సార్ . ."

" ఏమిటి అవును సార్? " అని తల ఎత్తి చూసారు. అతని కళ్ళు చిరాకు, కోపం వలన ఎఱ్ఱబడి ఉన్నాయి. మొహం గభీమని మారిపోయింది.

" అవును సార్ . . . నేను లంచం పుచ్చుకున్నాను, అది నిజమే . .. అందుకోసం ఏం జరుగుతుందో నాకు తెలుసు . .నాకు మరేం దారి తెలియలేదు, అందువలనే అలాగ చేసాను . . ఇప్పుడేమో నా ప్రశ్న తీరిపోయింది . . అందుకు మీరు ఎటువంటి శిక్ష ఐనా నాకు విధించవచ్చు . . " అని అంటూంటే వాడి మొహాన్ని అతను బాగా పరిశీలించారు.

" ఐతే మరెందుకు ఇక్కడికి వచ్చావ్?" అని తన చూపుని మళ్ళీ వాడి మొహం మీద పెట్టారు.

అతను మళ్ళీ మనోవ్యాధితో వాడిని చూసారు. వాడి మాటలు ఇంకొకసారి తనలో ఆలోచించారు:

వాడికే తను ఎందుకు వచ్చానని బోధపడలేదా? ఒక నిమిషం మౌనంగా కళ్ళప్పగించి చూసాడు. పొంగి వస్తున్న దుఃఖాన్ని మింగి, మెల్లిగా మాట్లాడాడు:

" సార్, నేను లంచం పుచ్చుకున్నాను! కాని డబ్బుకోసం ఆశ పడి, దుబారా ఖర్చులకోసం నేను ఆ పని చెయ్యలేదు. ఇంతవరకు నేను లంచం తీసుకోలేదు, లంచం పుచ్చుకొనే అలవాటు వలన తీసుకోలేదు. ఐతే ఇక నేను ఉద్యోగం చేస్తే అప్పుడుకూడా ఇక లంచం పుచ్చుకోను . . ఇది సత్యం సార్ . . అది చెప్పి వెళ్ళడానికే నేను ఇప్పుడు వచ్చాను . . ఇక మీరు నా గురించి ఎటువంటి తీర్పు చేసినా నాకు విచారం లేదు . . ఆ శిక్షకి నేను అర్హుడనే . ."

" ఇంతవరకు నేను లంచం తీసుకోలేదు, లంచం పుచ్చుకొనే అలవాటు వలన తీసుకోలేదు . . "

ఆ మాటలు ధీర్గంగా ఆలోచిస్తూ ఆ మేజామీద ఉన్న ఆ కవరుని - అది ఆ బిజినెస్ మేన్ ఇచ్చినది - చూసారు. ఒక క్షణం తనగురించి ఆలోచించారు.

" Nonsense, " అని తన మొహంకి ఎదురుగా చెయ్యి ఊపి లేనిపోని ఆలోచనని తోసి పారేసారు.

"నీ Personal File ఇవాళ చూసాను. నువ్వు మంచి బుద్ధిమంతుడువి, మరెందుకు ఎటువంటి చింతన లేకుండా ఇలాగ



చేసావు? ఏమైనా . . నువ్వు చేసినది తప్పే కదా?" అని తనలో మాట్లాడుతున్నట్లు రావు అడిగారు.

" అవును సార్ . ."

" ఐతే , ఎందుకు ఇలా చేసావు? నా పేరు చెప్పినా హేడ్ క్లార్కు పాస్ చేసిన ఒక పనికి నువ్వు అడ్డంగా నిలబడి లంచం పుచ్చుకున్నావని . . . ఆ మనిషే నీకు ఎదురుగా సాక్ష్యం చెప్తున్నాడే . . " అని చెప్పి గ్లాసులోని సారాయి తాగారు. ఎక్కువ ఆలోచనవలన అతని మొహంలో చెమట కారుతోంది. నుదుటని తుడుచుకొని చుట్ట తాగారు. అప్పు వచ్చి గ్లాసులో సారాయి పోసి సోడా కలిపాడు. వొంగి ఉన్న అప్పు వీపుకి పైకి తల ఎత్తి రావు మళ్ళీ జోసపుని బెదిరిస్తునట్లు అడిగారు: " ఇటువంటి అపచారం చెయ్యడానికి ఏమిటి కారణం? What is it? " అని అడిగారు.

జోసపు ఏడుస్తూ బదులు చెప్పాడు: " అది . . నా బిడ్డ సార్ . . ఇవాళ పొద్దున్న చనిపోయిన నా పిల్లవాడు . . అతనే సార్ . . "

రావు ఉలిక్కి పడ్డారు. " Joseph, I am sorry . ." అని తల వంచారు. మళ్ళీ తల ఎత్తి చూడడానికి కొంత సమయం పట్టింది. అతని వెనుకనుంచి మెల్లిగా వస్తున్న ఆ సంగీతంలోకూడా ఏదో శోకం ఉన్నట్లు అనిపించింది.

రావు ఒక నిట్టూర్పు వదిలి, తల ఎత్తి చూసారు. అప్పుడే జోసపు తన మొహం తుడుచుకుంటున్నాడు.

" జోసఫ్, ఇలాగ కూర్చో . . " అని తన ఎదుట ఉన్న ఒక కుర్చీని చూపారు.

" పరవాలేదు సార్ . . ఇలాగే . . " అని జోసఫ్ కొంచం జరిగి నిలబడ్డాడు. రావు వాడిని తరిచి అడిగారు

" నీ పిల్లవాడికి ఎంత వయసు?"

"ఆరేళ్ళు సార్ . ."

"ఏమయింది అబ్బాయికి?"

"Diphthiriyaa . . గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాను . . చాలా ప్రియమైన సూది మందట. ఇంకొక కేసులో వేయడంవలన చేతిలో లేదన్నారు, ప్రైవేటు డాక్టర్ దగ్గర వెంటనే వెళ్ళమన్నారు . . నా దగ్గర ఒక పైసా కూడా లేదు . . ఇది ఒక క్లార్కు అబ్బాయికి రావలసిన వ్యాధి అని నాకు అప్పుడు తెలియలేదు . . ఎవరెవరినో అడిగి చూసాను . . ఇప్పుడు నేను లంచం పుచ్చుకున్నాను అని అంటున్న వాళ్ళనికూడా అడిగేను . . వాళ్ళ దగ్గరకూడా డబ్బు లేదు . . మరి వాళ్ళేం లంచం తీసుకొనే మనుషులా - నాకెలా వంద రూపాయలు ఇవ్వగలరు? అప్పుడే . . నేను - మొండిగా, మూర్ఖంగా అతన్ని నూరు రూపాయలు ఇమ్మని నిర్భందించాను. నేను చేసినది తప్పు, నా ఉద్యోగానికే రేపు పోసి రావొచ్చు అని నాకు తెలిసే అలాగ చేసాను



. . ఐతే ఆ కరుణించే దేవుడు నా బిడ్డ ఒక లంచగొండి క్లార్కు కొడుకుగా ఉండవద్దని . . ."

జోసఫ్ చెప్పి ముగించడానికి ముందే, " No, no . . అలాగ అనకు జోసఫ్. . " అని రావు అతని నోరు ముసారు. కొంచ సేపు మౌనంగా ఉన్నారు. ఆ మౌన క్షణాల్లో - తను తాగుబోతుగా మారని రోజుల్లో, తను ఒక నిజాయితీ Class III ఆఫీసరుగా ఉద్యోగం చేసినప్పుడు తనతో జీవించిన భార్యని ఎందుకో అతను తలుచుకున్నారు. ఆమె పోయిన తరువాతే ఆ శోకంలో మునిగి ఒక తాగుబోతుగా, స్త్రీలోలుడుగా, లంచాలు తీసుకుంటూ ఉన్న తన్ను విడచి జీవిస్తున్న తన ఇద్దరు కొడుకులని అతను తలుచుకున్నారు. ఒక సారి బాగా దగ్గి, తన్ను సర్దుకొని అతను అన్నారు: "జోసఫ్, నీకు ఏర్పడిన ఈ శోకానికి నేను బాధ పడుతున్నాను. నాకు నిన్ను పొగడాలని ఉంది - నీ ధైర్యం కోసం . . 'నేను లంచం పుచ్చుకున్నాను ' అని నువ్వు చెప్పావుగా, ఆ నిజాయితీ కోసం . . అందువలనే 'ఇక నేను ఉద్యోగం చేస్తే అప్పుడుకూడా ఇక లంచం పుచ్చుకోను' అని నువ్వు చెప్పే మాటలు నేను మనసార నమ్మగలను," అని అన్నారు.

ఇప్పుడే జోసఫ్ కి చేతులూ, కాళ్ళూ వణకడం ఆరంభించాయి.

మధుసూదనరావు మేజామీద ఉన్న ఆ కవరుని ధీర్గంగా చూసారు. తరువాత ఒక వెర్రి నవ్వుతో అన్నారు: " నాకూ నీ

లాగే లంచమంటే అసహ్యమే; ఇప్పుడుకూడా నేను లంచానికి విరోధి; ఐతే నేను ఇలా అంటే ' సరే, సైతాను వేదం ఉదాహరిస్తున్నాడు ' అని నీకు అనిపిస్తుందేమో? " అని అడిగారు. వెంటనే ' నేను అలాగ అడిగి ఉండ కూడదు, ' అని తనలో అనుకున్నారు.

జోసఫు జవాబే మీ చెప్పలేక నోరు మూసుకొని సిలబడ్డాడు.

అతను మళ్ళీ చుట్ట కాల్చుకొని మాట్లాడారు: " ఆ మాటకు వస్తే ఎవరూ లంచం తీసుకోవాలని ఆశ పడి దాన్ని పుచ్చుకోరు; ఎప్పుడైనా ఒక అత్యవసర పరిస్థితిలో లంచం పుచ్చుకుంటారు. కాని అందరికీ నీలాగ ఒప్పుకోడానికి మగతనమో, గుండె ధైర్యమో లేదు . . ." అని చెప్పి ఆగారు; తన గురించే మళ్ళీ ఆలోచించారు.

మళ్ళీ ఒక నిట్టూర్పు. "అవును, ఇది కావాలి అని ఒక మనిషికి ఆశ వస్తే దానికేం అంతు ఉందా? అందువలనే నా దగ్గర పని చేసే ఉద్యోగులని నేను ఎలాగ దండించుతాను అని నీకు తెలిసి ఉండవచ్చు. నా గురించి నువ్వు అన్నీ విని ఉంటావు. కాని మీరు అవన్ని చెయ్యడానికి నేను అనుమతించను . ." అని ఆక్రోషంగా ఆ చుట్టను జోసఫ్ పక్క చూపిస్తూ అతను చెప్పారు: " అవును, నేను అది సహించలేను!"



ఉన్నపాటున అతని మనసులో శాంతి కనిపించింది; మళ్ళీ తాగడం ఆరంభించారు. జోసఫ్ ని చూస్తూ చెప్పారు:

"ఒక అత్యవసర పరిస్థితిలో లంచం పుచ్చుకున్నా లంచగొండితనం ఈ సమాజంలో పెరిగిపోవడానికి కారణం ఆవశ్యకత మాత్రం కాదు; అది ఒక అలవాటుగా మారిపోవడం వలనే! అవును, ఇవన్నీ అలవాటులేగా? నేను చుట్టలు కాలుస్తున్నాను . బ్రాండీ తాగుతున్నాను . . ఇవన్ని మొదట అలవాటుగానే వచ్చాయి . ఏదైనా అలవాటు పడితే అందులోనుంచి తప్పుకోడం చాలా కష్టం! మరి నాకు కష్టమంటే నేను చేసేదంతా సరే అని నేను చెప్పవచ్చా? తరువాత నా పిల్లల గతి ఏమవుతుంది? నేను ఎందుకు వాళ్ళు నన్ను విడిచి జీవించాలని నిశ్చయించాను? వాళ్ళు చెడిపోకూడదనే . . నా కథ ఇంకా కొన్ని సంవత్సరాలలో ఐపోతుంది . . నాతో నా దురలవాటులు రిటైరు ఐపోతాయి . . మీరందరూ ఇంకా పల కాలం జీవించాలి . . అందువలనే మీరు తప్పు చేయడం నేను అనుమతించను . ." అని చెప్పి హుందాగా సిలబడ్డారు. అతని హృదయాన్ని ఉర్రూతూగిలించినట్లు ఆ నేపథ్య సంగీతంలో వయొలిన్లు కిందకీ మీదకీ పోటా పోటిలో పాల్గొన్నాయి.

జోసఫ్ శెలవు తీసుకోవాలని అతనికి నమస్కరించి సిలబడ్డాడు. అది చూడనట్లు రావు ఆకాశాన్ని చూస్తూ అన్నారు:

"సైతాను వేదం ఉదాహరించనీ .. అప్పుడే కొత్త సైతానులు అవతరించరు . . దానితో సైతాన్ని పట్టుకున్న పాపం కూడా కొంచం తగ్గుతుంది కదా?" అని చెప్పి తనలో నవ్వుకున్నారు.

"సరే, నేను శెలవు తీసుకుంటాను," అని జోసఫ్ మళ్ళీ చెప్పాడు.

" సరే, . ." అని ఎక్కడో చూస్తూ జవాబిచ్చిన రావు గభీమని తిరిగి " ఉండు . ." అని చెప్పి ఆ మేజా మీద ఉన్న కవర్ని తీసారు. ఒక క్షణం నవ్వి అందులోనుంచి ఒక నూరు రూపాయల నోటుని తీసి వాడికి అందిచ్చారు: " నువ్వేం లంచం పుచ్చుకోలేదు; నువ్వు తీసుకొన్నదేమో అప్పు మాత్రమే. రేపు దీన్ని వాడికి ఇచ్చేయి. ఇక నువ్వు వెళ్ళవచ్చు."

వణికిన చేతులతో అది పుచ్చుకొని కళ్ళు చెమ్మగిల్లుతుంటే జోసఫ్ బయటకు నడిచాడు.

వెళ్తున్నప్పుడు అతను రావుకోసం తనలో చెప్పుకున్నాడు: " దేవుడా! నేను తలధరించే వాళ్ళని నేను క్షమిస్తాను;నన్ను నువ్వు క్షమిస్తావా?"

మధుసూదనరావు వాడి వీపు చూస్తూ నిలబడ్డారు. హాలులోనుంచి వచ్చే గానంలో ఒక వయొలిను కమాను కొస మెరుపుతో ఒక సుస్వరమైన రాగాన్ని అతని ఆత్మలో కలిపి గుసగుసలాడింది.



గభీమని అనేక వయొలిన్ లు ఒకే సారి ఉచ్చ స్థాయిలో నినాదించి, నాలుగు సార్లు ఏదో సందేశాన్ని ప్రకటన చేసాయి.

****

మరు నాడు మధుసూదన్ రావు ఆఫీసునుంచి అతను సంతకం చేసి వచ్చిన ఫైళ్ళలోనుంచి చాలా ఆతృతతో జోసఫ్ పర్సనల్ ఫైల్ని తీసి చదివారు హెడ్ క్లార్కు రామభద్రన్.

అందులో " ఈ కార్యాలయంలో పని చేసేవారిలో నిజమైన ఉద్యోగస్తుడు " అన్న వార్తలు చదివి అతని మొహం నల్లబడింది. అతనికి ఒక విధమైన ఆశ్చర్యమూ, నిరుత్సాహమూ కలిగాయి. "ఇది ఒక తాగుబోతు ఆఫీసరు వాగుడు," అని తనలో చెప్పుకొని మొహం చిట్లించుకున్నారు.

అప్పుడు మధుసూదనరావు తాగి ఉండలేదు అనడానికి ఒకటే నిదర్శనం ఇదిగో - నవ్వడమంటే ఎరుగని, ఒక విగ్రహంలాగ, ఎవరినీ లెక్క చెయ్యకుండా, అహంకారంతో, ఆఫీసు నుంచి బయలుదేరి తన కారుకి వెళ్తున్న అతని నడక!

అతను కారులో ఎక్కి వెళ్ళిపోయిన తరువాతకూడా ఆ దిశనే చూస్తూ కూర్చున్నారు రామభద్రన్, ఇంకో మూల ఉన్న జోసఫ్.

ఇద్దరూ అతన్ని చూసారు; కాని రెండు వేరే వేరే కోణాల నుంచి.

******